**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

# బులెటిన్ నెం. XXXIV/72/2023

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 09.09.2023 (శనివారం) నుండి 13.09.2023 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 24 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల నుండి మురుగు నీటిని తీసివేయాలి.
- తక్కువ నీటి లభ్యత వలన వరి పంట సాగుచేయని రైతులు ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని ఆరుతడి పంటలైన పెసర, మినుము, కంది, జొన్న, మొక్కజొన్న, పేరుశనగ, ప్రొద్దుతిరుగుడు మరియు ఆముదము పంటలను సెప్టెంబర్ 15వ తేదీ నుండి విత్తుకొనుటకు అనుకూలం.
- నీటి లభ్యతని బట్టి రైతులు ఈ పంటలకు తేమ సునితదశలలో నీటిని ఇచ్చి వారికి అనుకూలమైన పంటలను సాగు చేసుకోవాలి.
- ప్రస్తుత కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార పంటలకు పైపాటుగా నత్రజని మరియు పొటాసియం ఎరువులను అందించాలి.

**వరి**

- రాష్ట్రంలో పస్తుతం వరి పంట పిలక దశ నుండి చిరుపొట్ట దశలో ఉంది.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు కలుగచేసే కారకాలు నివసించి వరి పంటను ఆశించును.
- వరిలో పైపాటుగా రసాయన ఎరువులు దుబ్బు చేసే దశలో మరియు అంకురం తొడిగే దశలో బురద పదునులో మాత్రమే పొలంలో సమానంగా వెదజల్లి మరలా 48 గంటల తర్వాత నీరు పెట్టాలి.

- వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో తాటాకు తెగులు గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేబ్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఉల్లికోడు ఆశించే ప్రాంతాలలో నాటిన 10 నుండి 15 రోజులలో ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.
- వరిలో పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కాండంతొలుచు పురుగును గమనించినట్లయితే నివారణకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 8 కిలోల కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 4G లేదా 4 కిలోల క్లోరాంట్రనిలిప్రోల్ 0.4G లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G గుళికలను పొలంలో వేసుకోవాలి.

## ప్రత్తి

- రాష్ట్రంలో ప్రత్తి పంట పూత నుండి కాయ అభివృద్ధి దశలో ఉంది (45-75 DAS).
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.

- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 మరియు 40 రోజుల వయసున్న పంటకు మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు
  - ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
  - పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పేనుబంక గమనించడమైనది. నివారణకు, ఫ్లునికామిడ్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- రాష్ట్రంలో మొక్కజొన్న పంట కంకి ఏర్పడే దశ నుండి కంకి పాలు పోసుకునే దశలో ఉంది (30-75 DAS).
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పైపాటుగా ఎకరాకు 50 కిలోల యూరియా మరియు 17 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను పంట పూత దశలో మొక్కలకు 5 సెం.మీ. దూరంలో మరియు అంతే లోతులో వేసి మట్టితో కప్పవలెను.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## సోయాచిక్కుడు

- రాష్ట్రంలో సోయాచిక్కుడు పంట పూత నుండి పిందె మరియు కాయ అభివృద్ధి దశలో ఉంది (45-75 DAS).
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పెంకు పురుగు ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్తగా పురుగులు ఆశించకుండా 0.4 మి.లీ. థయోమిథాక్సిం + లాంబ్డా సైలోత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరం పొలంలో వెద జల్లుకోవాలి.
- సోయాచిక్కుడులో పొగాకు లద్దె పురుగు నివారణకు, 1 మి.లీ. నోవల్యూరాన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ 20% EC లేదా 1.5 గ్రా. థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- రాష్ట్రంలో పెసర పంట పూత నుండి కోత దశలో ఉంది (45-65 DAS).
- రాష్ట్రంలో మినుము పంట పూత నుండి కాయ అభివృద్ధి మరియు కోత దశలో ఉంది (45-75 DAS).
- కాయతొలుచు పురుగు గమనించినట్లయితే నివారణకు,
  - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5మి.లీ. వేపనూనె లేదా 2.5మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
  - ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 1.0మి.లీ. నోవల్యూరాన్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 మి.లీ. ఫ్లుబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కంది

- రాష్ట్రంలో కంది పంట మొక్క దశ నుండి శాకీయ దశలో ఉంది (30-75 DAS).
- వర్షాధార పంటలలో చివరి అంతర కృషి తరువాత గొడ్డు చాలు వేయడంద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.

- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని అంతర కృషి చేసి కలుపు నివారించి నేలలో తేమను సంరక్షించుకోవాలి.
- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- మిరప పంట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**వంగ**

- వంగలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

**టమాట**

- టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి